RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 84 శుక్రవారం 07 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

### ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా

# కలిసికట్టుగా పని చేయాలి

- పార్టీ ముఖ్య నాయకులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి
- ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించారు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. - మిగతా 2 లో

# సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- పీజేఆర్ విషయంలో బీఆర్ఎస్ సెంటిమెంట్ ఏమైందని కోమటిరెడ్డి ప్రశ్న
- జూబ్లీహిల్స్‌లో 30 నుంచి 50 వేల మెజార్టీతో
- కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా
- ప్రభుత్వ పనితీరు చూసే ప్రజలు మద్దతిస్తున్నారని వెల్లడి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సెంటిమెంట్ రాజకీయాలు అన్ని సమయాల్లో పనిచేయవని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేస్తారని ఆయన స్పష్టం చేశారు. 30 నుంచి 50 వేల ఓట్ల భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా - మిగతా 2 లో

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై

# కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపెవరిదో సర్వేల్లో తేలడం లేదన్న కిషన్ రెడ్డి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని వ్యాఖ్య
- నియోజకవర్గ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలన్న కేంద్ర మంత్రి



2 లో

### కూలిన హెలికాప్టర్‌తో

# పాక్ దుష్ప్రచారం

- పాత వీడియో అంటూ క్లారిటీ ఇచ్చిన భారత్
- ఐఎం-17 హెలికాప్టర్‌ను తమ క్షిపణి కూల్చివేసిందని పాక్ అనుకూల సామాజిక ఖాతాల దుష్ప్రచారం
- అది పాత వీడియో అంటూ స్పష్టతనిచ్చిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం
- నకిలీ సమాచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని భారత్ విజ్ఞప్తి




ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతీయ ఎంఐ-17 హెలికాప్టర్‌ను తమ క్షిపణి ద్వారా కూల్చివేశామని పాకిస్థాన్ అనుకూల సామాజిక మాధ్యమల ఖాతాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారాన్ని భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినప్పటికీ పాకిస్థాన్ తన దుష్ప్రచారాన్ని ఆపడం లేదు.కొన్ని పాకిస్థాన్ అనుకూల ఖాతాలు పాత వీడియోలను తిరిగి ప్రసారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయి. ఐఎం-17 హెలికాప్టర్‌ను - మిగతా 2 లో

# బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్

- డిప్యూటీ సీఎంకు చేదు అనుభవం
- బీహార్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తి
- సాయంత్రం 5 గంటల వరకు 60.13 శాతం ఓటింగ్ నమోదు
- తొలి దశలో 121 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి
- లఖిసరాయ్ నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఉద్రిక్తత
- ఈ నెల11న రెండో దశ పోలింగ్.. 14న ఓట్ల లెక్కింపు



దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో, తొలి దశలో భాగంగా 121 నియోజకవర్గాలకు గురువారం ఎన్నికలు జరిగాయి. మిగిలిన స్థానాలకు నవంబర్ - మిగతా 2 లో

### మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..

### వారు 'కావాలి బ్రో' అంటోంది





- హోంమంత్రి వంగలపూడి అనిత
- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక
- 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు

ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు - మిగతా 2 లో

### చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో

# డేటా ఆధారిత పాలనపై సదస్సు

- సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు
- వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు
- ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్న చంద్రబాబు
- దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు
- 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు
- గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలన్నారు.గ్రామ సచివాలయాన్ని- మిగతా 2 లో

### ఏపీ టెక్స్‌టైల్ రంగంలోకి

# 9 కంపెనీలు



2 లో

- విశాఖ సదస్సులో ఎంవోయూలు
- రాయలసీమలో పరిశ్రమల ఏర్పాటుకు సంస్థల ఆసక్తి
- కొత్త టెక్స్‌టైల్ పాలసీ వల్లే పెట్టుబడులు వస్తున్నాయన్న మంత్రి సవిత
- గార్మెంట్స్, అపెరల్, మ్యాట్రెస్ తయారీ యూనిట్ల ఏర్పాటు
- కంపెనీ ప్రతినిధులతో మంత్రి సవిత భేటీ, చర్చలు

# సంపాదకీయం

## ట్రంప్‌కు 'బ్యాలెట్' షాక్!



తొమ్మిది నెలల క్రితం అధికారంలోకొచ్చింది మొదలు ఇంటా బయటా విపరీత పోకడలతో, వింత నిర్ణయాలతో బెంబేలెత్తిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు తొలిసారి ఓటర్లు షాకిచ్చారు. ఆయన సోషలిస్టు, కమ్యూనిస్టు అంటూ ఈసడించుకున్న 34 ఏళ్ల యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా మంచి మెజారిటీతో ఎన్నికయ్యారు. మరోపక్క నిరుడు అధ్యక్ష ఎన్నికల్లో డెమాక్రటిక్ పార్టీకి మొహం చాటేసిన వర్జీనియా, న్యూజెర్సీ రాష్ట్రాలు గవర్నర్ ఎన్నికల్లో తిరిగి ఆ పార్టీ వైపు మొగ్గాయి.ఆ రెండు చోట్లా డెమాక్రాట్ల తరఫున పోటీచేసిన మహిళా అభ్యర్థులు మికీ షెరిల్, అబిగైల్ స్పాన్‌బెర్గర్ ఘనవిజయం సాధించారు. క్యాలిఫోర్నియాలో ప్రతినిధుల సభకూ, సెనేట్ సీట్లకూ జిల్లాల హద్దులు నిర్ణయించే పోలింగ్‌లో సైతం డెమాక్రాట్లదే పైచేయి. ఈ లెక్కన వచ్చే ఏడాది ప్రతినిధుల సభకూ, సెనేట్‌లోని కొన్ని స్థానాలకూ జరగబోయే ఎన్నికలపై రిపబ్లికన్లు ఆశ వదులుకోవాల్సి రావొచ్చు.ట్రంప్ దూకుడుతో చేష్టలుడిగిన డెమాక్రటిక్ పార్టీకి ఓటర్లే ఊపిరి పోశారని ఫలితాల సరళి చెబుతోంది. న్యూయార్క్ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని స్థాయిలో 20 లక్షల మందిపైగా ఓటు హక్కు వినియోగించుకోవటమైనా, వారిలో సగంమందికి పైగా మమ్దానీ పక్షాన నిలవటం అయినా అసాధారణం. న్యూయార్క్ వందేళ్ల చరిత్రలో ఆయనది ప్రత్యేకమైన రికార్డు. ముస్లిం కావటం, భారతీయ మూలాలున్న వ్యక్తి అయివుండటం, చిన్న వయసులో కీలక పదవికి చేరుకోవటం రికార్డు. విజేతలు ముగ్గురూ కావడానికి డెమాక్రాట్లే అయినా భిన్న దృక్పథాలున్నవారు.గవర్నర్లుగా ఎన్నికైన షెరిల్, స్పాన్‌బెర్గర్ మధ్యేవాదులు కాగా, మమ్దానీ వామపక్ష భావాలున్నవారు. నమ్ముకున్న మధ్యేవాదాన్ని విడనాడితే తప్ప ఉనికి ఉండబోదన్న ఆందోళనలో డెమాక్రాట్లున్న తరుణంలో మొన్న ఫిబ్రవరిలో మేయర్ అభ్యర్థిత్వం కోసం పార్టీలో జరిగిన పోటీలో మమ్దానీ నిలిచారు. అప్పటికి ఆయనకు నిండా ఒక శాతం ఓట్లు కూడా లేవు. పైగా పోటీపడింది పార్టీలో సంవత్సరాలుగా పాతుకుపోయి, గవర్నర్‌గా ఎంతో అనుభవం గడించిన ఆండ్రూ కూమోతో. కూమోకు ఐశ్వర్యవంతుల దన్నుంది.పైగా రిపబ్లికన్లకూ, డెమాక్రాట్లకూ అనేక అంశాల్లో భిన్నాభిప్రాయాలున్నా యూదుల ఓటు బ్యాంక్‌ను దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్‌నే సమర్థిస్తారు. అలాంటి పార్టీలో మేయర్ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తూ పాలస్తీనాలో ఇజ్రాయెల్ ఊచకోతను వ్యతిరేకించటం, మానవ హక్కుల హననాన్ని నిరసించటం సామాన్యం కాదు. ఆ పని మమ్దానీ చేయగలిగారు. దీంతోపాటు వలసదారులపై ట్రంప్ కత్తిగట్టడాన్ని బాహాటంగా ఖండించారు.ఇదంతా పార్టీకి చేటు తెస్తుందని స్వపక్షంలోనే అనేకులు లబలబలాడారు. కానీ మమ్దానీ దృఢంగా నిలబడ్డారు. కనీస అవసరాలైన తిండిగింజలు, గూడు, ఆరోగ్యం అందుబాటు ధరల్లో ఉండాలన్న నినాదంతో ముందు కెళ్లారు. పార్టీలో తన రేటింగ్‌ను డబుల్ డిజిట్‌కు తీసుకెళ్లారు. సర్వేల్లో సైతం ముందంజలో ఉన్నారు. దీంతో ట్రంప్ బెదిరింపులకు దిగారు. న్యూయార్క్‌కు ఫెడరల్ నిధులు ఆపేస్తాననీ, నగరం సర్వనాశనమవుతుందనీ హెచ్చరించారు. కానీ జనం బేఖాతరు చేశారు.వలసలపై యుద్ధం చేస్తున్న 'మాగా' ఉద్యమకారులు, రిపబ్లికన్లకు వారిదైన 'రెడ్ బుక్' రాజ్యాంగం ఉంది. దాని సాయంతో విశ్వవిద్యాలయాల్లోనూ, రోడ్లపైనా చెలరేగిపోతున్నారు. ఈ ఎన్నికల్లో వారిది చిత్రమైన అవస్థ. ట్రంప్ నేరుగా స్పందించాలా లేదా అన్నది వారు తేల్చుకోలేకపోయారు. సంప్రదాయ ఓట్లు రాలాలంటే ట్రంప్ స్పందించి తీరాలి. తీరా ఓటమి పాలైతే ట్రంప్‌పై రిఫరెండమ్ అవుతుంది. చివరకు ఆయన మమ్దానీపై నిప్పులు చెరిగారు.సొంత పార్టీ అభ్యర్థి సిల్వాను కాదని కూమో వైపు మొగ్గారు. కానీ వ్రతం చెడ్డా ఫలితం దక్కలేదు. అందుకే ఈ ఓటమి పాపం ట్రంప్‌కి చుట్టుకుంది. అధికారం శాశ్వతమని విర్రవీగే దేశ దేశాల పాలకులకూ ఈ ఫలితాలు ఒక హెచ్చరిక. మందబలంతో చెలరేగితే చివరకు అధోగతేనని ఈ ఎన్నికల ఫలితాలు చాటుతున్నాయి. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 30 రాష్ట్రాలు రిపబ్లికన్లకు నీరాజనం పట్టి ఏడాది కాలేదు. ట్రంప్ తన నియంత పోకడలతో దాన్నంతటినీ కాలదన్నుకున్నారు. చేసుకున్నవారికి చేసుకున్నంత!

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వారు 'కావాలి బ్రో' అంటోంది

**మొదటిపేజీ తరువాయి** – పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు.యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు.తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఏపీ టెక్స్‌టైల్ రంగంలోకి 9 కంపెనీలు

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జౌళి రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు 9 కంపెనీలు ముందుకొచ్చాయని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న పార్టనర్‌షిప్ సదస్సులో ఈ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకోనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. నిన్న రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆయా కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు.ఈ సమావేశంలో కొందరు ప్రతినిధులు నేరుగా పాల్గొనగా, మరో ఐదుగురు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. మ్యాట్రెస్ మాన్యుఫ్యాక్చరింగ్, అపెరల్ ప్రొడక్షన్, గార్మెంట్స్ తయారీ, పాలిస్టర్ వేడింగ్ వంటి యూనిట్ల ఏర్పాటుకు ఈ సంస్థలు ఆసక్తి చూపినట్లు మంత్రి సవిత ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా, ఈ కంపెనీలు తమ పరిశ్రమలను రాయలసీమ ప్రాంతంలో స్థాపించడానికి సుముఖత వ్యక్తం చేశాయని ఆమె పేర్కొన్నారు. ఏయే ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనే అంశంపై విశాఖ సదస్సులో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన టెక్స్‌టైల్ పాలసీకి పారిశ్రామికవేత్తల నుంచి మంచి స్పందన వస్తోందని మంత్రి సవిత అన్నారు. ఈ పాలసీ వల్లే పలువురు పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని కంపెనీలు రాష్ట్రంలో తమ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశానికి హాజరైన నలుగురు పెట్టుబడిదారులను మంత్రి సవిత ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.


## బీహార్‌లో ముగిసిన తొలి విడత పోలింగ్

**మొదటిపేజీ తరువాయి** – 11న పోలింగ్ నిర్వహించి, ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

తొలి విడత పోలింగ్ ప్రక్రియ దాదాపు ప్రశాంతంగానే ముగిసినప్పటికీ, లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీహార్ డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై కొందరు వ్యక్తులు దాడికి యత్నించారు.లఖిసరాయ్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. కొందరు వ్యక్తులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనంపై చెప్పులు, పేడ విసిరి, 'ముర్దాబాద్' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన వాహనం ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఈ ఒక్క ఘటన మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు అధికారులు తెలిపారు.

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

**మొదటిపేజీ తరువాయి** – విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు.డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగిం చగలుగుతు న్నామని అన్నారు.



గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు.2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఏ పార్టీ గెలుస్తుందనే దానిపై సర్వేల్లోనూ స్పష్టత రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే విషయంలో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ హామీల గురించి ప్రస్తావించడం లేదని, ఇచ్చిన గ్యారంటీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఉచిత బస్సు పథకం గురించి మాట్లాడుతున్నారని, అన్ని సమస్యలకు అదే పరిష్కాం మన్నట్లు వ్యవహరించడం వారి మూర?త్వమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ఎక్కువ వాటా కేంద్రానిదేనని, ఆ పథకాన్ని ఆపేస్తామని సీఎం ఎలా అంటారని ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉండే కనీస అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైందని గుర్తుచేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోలేకపోతున్నారని, ఈ గందరగోళం సర్వేల్లోనూ ప్రతిబింబిస్తోందని



ఆయన విశ్లేషించారు.

## కూలిన హెలికాప్టర్‌తో పాక్ దుష్ప్రచారం

**మొదటిపేజీ తరువాయి** – క్షిపణి ద్వారా కూల్చివేశామని చేస్తున్న ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందిస్తూ ఇది 2019లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో అని స్పష్టం చేసింది.భారత వాయుసేనకు చెందిన ఎంఐ-17 వీ5 హెలికాప్టర్ జమ్మూకశ్మీర్‌లోని బుద్గామ్ సమీపంలో అప్పట్లో కూలిన విషయాన్ని గుర్తు చేసింది. ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తూ భారత ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పాక్ అనుకూల ఖాతాల ద్వారా ఇలాంటి నకిలీ సమాచారాన్ని తరుచూ ప్రచారం చేస్తున్నారని తెలిపింది. ఇలాంటి అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

## ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలి



**మొదటిపేజీ తరువాయి** – జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించారు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్డు షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు



**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశారు.ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "దివంగత నేత పీజేఆర్ చనిపోయినప్పుడు, ఆయన భార్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి మూడు గంటలు పట్టింది. అప్పుడు వారి సెంటిమెంట్ ఏమైంది? నిజంగా సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనే బీఆర్ఎస్ గెలిచి ఉండేది" అని అన్నారు. ప్రజలు సెంటిమెంట్‌ను నమ్మే స్థితిలో లేరని, ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు.తమ ప్రభుత్వ పాలనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, కాంగ్రెస్ పార్టీకే తమ ఓటు అని స్పష్టంగా చెబుతున్నారని వివరించారు. "ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 20 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం. ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా ఆగిన ఈ ప్రక్రియ, ఎన్నికలు ముగియగానే తిరిగి ప్రారంభిస్తాం. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు.కొందరు 'కారు కావాలా, బుల్డోజర్ కావాలా' అని నినాదాలు చేస్తున్నారని, కానీ ఇక్కడ కారు గుర్తుకే దిక్కులేదని ఎద్దేవా చేశారు. తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను రౌడీ షీటర్ అంటున్నారని, దమ్ముంటే కేటీఆర్ ఒక్క ఎఫ్ఐఆర్ అయినా బయటపెట్టాలని సవాల్ విసిరారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించబోతోందని ఆయన పునరుద్ఘాటించారు.

## చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

### సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు

### వీడియో కాన్ఫరెన్సు ద్వారా హాజరైన జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు

### ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్న ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు.డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు.2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను



సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## బండి సంజయ్ సభకు అనుమతి రద్దు

### బీజేపీ ఆగ్రహం

### బోరబండలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సభకు అనుమతి రద్దు

### కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడి వల్లే పోలీసులు వెనక్కి తగ్గారని బీజేపీ ఆరోపణ

### తొలుత అనుమతిచ్చి ఇప్పుడు రద్దు చేయడమేంటని నేతల ఆగ్రహం



హైదరాబాద్‌లోని బోరబండలో ఈరోజు జరగాల్సిన కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సభకు పోలీసులు అనుమతిని రద్దు చేశారు. తొలుత సభకు అంగీకారం తెలిపి, చివరి నిమిషంలో అనుమతి నిరాకరించడంపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామంతో బోరబండలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ విషయంపై బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకసారి అనుమతి మంజూరు చేశాక, మళ్లీ రద్దు చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.ఏదేమైనా, అనుకున్న ప్రకారం సాయంత్రం బోరబండలో సభ నిర్వహించి తీరుతామని ధర్మారావు స్పష్టం చేశారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించి, బండి సంజయ్ సభకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. సభకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన గుర్తుచేశారు.

## 180 కి.మీ వేగంతో వందే భారత్ స్లీపర్

### అయినా చుక్క నీరు ఒలకలేదు



భారతీయ రైల్వే చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు చైర్ కార్ కోచ్‌లతో ప్రయాణికులను ఆకట్టుకున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. ఇప్పుడు స్లీపర్ వెర్షన్‌లోనూ పరుగులు పెట్టేందుకు సిద్ధమైంది. ఇటీవల నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని అబ్బురపరిచింది. ఇంత వేగంతో ప్రయాణిస్తున్నప్పటికీ, రైలులోని స్థిరత్వం ఎంత అద్భుతంగా ఉందో నిరూపించే వీడియో ఒకటి ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది.సవాయి మాధోపూర్-కోటా-నాగ్డా సెక్షన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ రైల్వే ఉద్యోగి లోకో పైలట్ క్యాబిన్‌లో ఒక వీడియో తీశారు. స్పీడోమీటర్ ముందు మూడు నీటి గ్లాసులను ఉంచి, రైలు వేగాన్ని రికార్డ్ చేశారు. స్పీడోమీటర్ ముల్లు గంటకు 180 కి.మీ వేగాన్ని సూచిస్తున్నప్పటికీ, గ్లాసుల్లోని నీరు చుక్క కూడా కింద పడకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. రైలు ఎంత స్థిరంగా ఉందో ఈ 27 సెకన్ల వీడియో స్పష్టంగా చూపిస్తోంది.వందే భారత్ రైళ్లు ప్రారంభమైనప్పటి నుంచి వాటి వేగం, ఆధునిక సౌకర్యాలకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది. అయితే ఇప్పటివరకు కేవలం చైర్ కార్ సీటింగ్ మాత్రమే అందుబాటులో ఉండేది. దీంతో దూరప్రాంత రాత్రి ప్రయాణాలకు ఈ సేవలు పరిమితంగా ఉండేవి. ఇప్పుడు స్లీపర్ వెర్షన్‌ను ప్రవేశపెట్టడంతో, సుదూర ప్రయాణికులకు కూడా వందే భారత్ అనుభూతిని అందించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది.ప్రస్తుతం ఈ ట్రయల్ రన్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రైలు వేగానికి, దాని స్థిరత్వానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈ విజయవంతమైన పరీక్షతో, త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తన్నీరు సత్యనారాయణ రావు కి నివాళి



**తెలంగాణ సేన న్యూస్** : హైదరాబాద్ నార్సింగ్ కన్వెన్షన్ హాల్లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ రావు దశదినకర్మ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె దివంగత సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయనకు హృదయపూర్వక నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పిన సునీతమ్మ 'సత్యనారాయణ రావు ప్రజా సేవలో ఆదర్శప్రాయమైన వ్యక్తి, వినయశీలుడు, సేవామూర్తి. ఆయన స్ఫూర్తితోనే అనేక మంది ప్రజాప్రతినిధులు ప్రజల సేవలో ముందుకు సాగుతున్నారు" కొనసాగారు. అని పేర్కొన్నారు.

## సొమ్ము కేంద్ర ప్రభుత్వానివి, సోకు రాష్ట్ర ప్రభుత్వానివి అన్నట్టు గా వ్యవహరిస్తున్నది




**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్** :కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (%ావీ+ఖా%) కింద దేశవ్యాప్తంగా పేదలందరికీ 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందిస్తోంది. కేవలం 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. కానీ 6 గ్యారెంటీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల వద్ద పంపిణీ చేస్తున్నటువంటి బ్యాగులపై 6 గ్యారెంటీలు రాస్తూ ప్రచారం చేసుకుంటూ, అదేవిధంగా తప్పుడు ప్రచారంతో సన్న బియ్యం మేమే ఇస్తున్నట్లుగా సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది అనే నిజాన్ని కప్పిపుచ్చుతూ, సోకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానివి అన్నట్లుగా రేవంత్ సర్కారు వ్యవహరిస్తున్నందుకు మిడ్జిల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎల్లయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేకర్, దేవేందర్, భీమయ్య, మండల నాయకులు వెంకటయ్య, బుచ్చయ్య, భీమయ్య, జంగయ్య, నవీన్, మధు, బిర్లా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో డి ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేత




**తెలంగాణసేన** : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండల ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన ఈజీఎస్ పనుల సోషల్ ఆడిట్ చివరి నివేదిక సమావేశంలో భాగంగా గురువారం అనంతరవుపల్లి ఈజిఎస్ పనిలో జరిగిన అవకతవకల గురించి డిఆర్డిఓ ఆఫీసర్ కు విన్నవించడం జరిగింది. ఈ అవకతవకల్లో భాగంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిఆర్డిఓకు తెలిపిన అనంతరావుపల్లికి సంబంధించిన గ్రామస్తులు భాగంగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిఆర్డిఓకు తెలిపిన అనంతరావుపల్లికి సంబంధించిన గ్రామస్తులు. దీనిపై స్పందించిన డిఆర్డిఓ తానే స్వయంగా వచ్చి పునర్విచారణ జరుపుతానని హామీ ఇవ్వడం జరిగింది. అని గ్రామస్తులు తెలిపారు

## రేవంత్‌పై ప్రశ్నించి నందుకు ముస్లిం నాయకుడి ఇంటి వద్ద అర్ధరాత్రి పోలీసుల హంగామా.



**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రశ్నించిన బీఆర్ఎస్ మైనారిటీ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ అబ్దుల్ వహీద్ ఇంటి వద్ద అర్ధరాత్రి హంగామా జరిగింది. రహమత్‌నగర్‌లోని అబ్దుల్ వహీద్ నివాసానికి రాత్రి సమయంలో పోలీసులు వెళ్లి కుటుంబ సభ్యులను బెదిరించినట్టు ఆయన ఆరోపించారు. ఇంట్లో మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నారని కూడా పట్టించుకోకుండా పోలీసులు ప్రవర్తించారని అబ్దుల్ వహీద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం తప్పా? అని ఆయన ప్రశ్నించారు. "ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిని నేను ప్రశ్నించాను. అదే ఇప్పుడు నాపై దౌర్జన్యానికి కారణమైందా?" అని వహీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యలని విమర్శించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్








**నవంబర్ 6 (తెలంగాణ సేన) :హైదరాబాద్** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వ హించారు. ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ సరదాగా దోసలు వేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపునిచ్చారు.

## సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాప్, లాడ్జీ లలో పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు.



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6 (తెలంగాణ సేన) :** సిరిసిల్ల లో పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, టాస్కోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో, పాన్ షాప్, కిరాణా షాప్ లలో, బస్టాండ్ ప్రాంతాల్లో, రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## హుజురాబాద్ లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి

### బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్.

### హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత.





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్06** : హుజురాబాద్ వద్ద వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణంకొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వము టెండర్ నోటీసు జారీ చేసియున్నారు. ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన హుజూరాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురి కాబడే అవకాశం ఉన్నందున ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణము రద్దు కొరకు గురువారం రోజు బీసీ జేఏసీ,బీసీ ఆజాది ఫెడరేషన్, ప్రజాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్య హుజురాబాద్ మెమోరాండం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకో వలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజూరాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కు తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు గైకొనబడునట్లు చూడగలరని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, కొలిపాక శంకర్, బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో బలగాలని దించండి

### ఈసీకి బీఆర్ఎస్ విజ్ఞప్తి

**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రిగ్గింగ్‌కి అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని పేర్కొంటూ, తక్షణమే కేంద్ర బలగాలను దించాలని కోరింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, రాష్ట్ర పోలీసులు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో వివరించారు. అంతేకాక, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తెలంగాణ ముఖ్యమంత్రి మరియు మంత్రులు ఉల్లంఘించారని కూడా బీఆర్ఎస్ పేర్కొంది. పోలింగ్ రోజున కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు అధికార అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కేంద్ర బలగాలను తక్షణమే నియమించాలని విజ్ఞప్తి చేసింది. ఇక మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం సమయంలో ముస్లింలపై చేసిన వ్యాఖ్యలపై కూడా బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, షకీల్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.




రేవంత్ రెడ్డిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రమాదకరంగా డస్ట్ తరలించిన వాహనం సీజ్

### అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

వేములవాడ, నవంబర్ 6 (తెలంగాణ సేన) : వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ తనిఖీలను నిర్వహిస్తుండగా, రహదారి భద్రతా ప్రమాణాలను ఉల్లంఘిస్తూ టిప్పర్ వాహనంలో డస్ట్‌ను నిర్లక్ష్యంగా తరలింపు జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనివల్ల రహదారిపై ప్రయాణిస్తున్న ఇతర వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ ఘటనపై ఎంవీ యాక్ట్





ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తాము. అలాగే, భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర వంటి నిర్మాణ సామగ్రి తరలించే సందర్భాల్లో వాహనాన్ని పూర్తిగా కవర్లు లేదా షీట్లు ఉపయోగించి మూసివేయాలి. రోడ్డు పైకి, ప్రజలపై ధూళి ఎగరకుండా తగు జాగ్రత్తలు తప్పనిసరి. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. చివరిగా, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులు రహదారి భద్రత పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యం, వాహన రాకపోకలు సజావుగా సాగేందుకు సహకరించాలని అదనపు ఎస్పీ కోరారు.

## అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవినాష్ సింధూర దంపతులకు ఘన సన్మానం

### సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవములో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి

మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త చికోటి వెంకటేశం వరలక్ష్మి దంపతులు శ్రీనివాస క్లాత్ స్టోర్ అధినేత వారి కుమారుడు కోడలు అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవినాష్ సింధూర దంపతులు కార్తీకమాసం పూజలు సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి రేణుక ఎల్లమ్మ ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అమెరికా సాఫ్ట్వేర్స్ చికోటి అవినాష్ సింధూర దంపతులను శాలువాతో సత్కరించి యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రఘునందన్ ధరణి సాఫ్ట్వేర్, హైదరాబాద్ ఉప్పల చండీశ్వర్ రాధాగుప్త, ప్రముఖ వ్యాపారవేత్త చింత దయాకర్ ధనలక్ష్మి, సిద్దిపేట ప్రముఖ వ్యాపారవేత్త విద్యాల శ్యాంసుందర్, వీరేశం భారతి, అమర్నాథ్ అపర్ణ, హేమలత రాజేందర్, ఎంఈఓ రిటైర్డ్ జనగాం, విద్యాల నాగమణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## దేవదాయ శాఖ కమిషనర్ను కలిసిన బాసర ఆలయ ఈవో అంజనీ దేవి



**తెలంగాణ సేన నవంబర్ 06 ( బాసర ప్రతినిధి )** : నిర్మల్ జిల్లా :-బాసర హైదరాబాద్ మహానగరంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవదాయ శాఖ కమిషనర్, హరీష్ ను, కలిసిన బాసర ఆలయ కార్యనిర్వాహణాధికారిని, అంజనీ దేవి, కలిసి పూలమాలతో పాటు అమ్మవారి శేష వస్త్రాలు లడ్డు ప్రసాదాలను బహూకరించారు. ఏఈఓ, సుదర్శన్ గౌడ్ ప్రధాన, అర్చకులు, సంజీవ్ మహారాజ్. అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించిన అధికారులు. అనంతరం బాసర నిర్వహణ అధికారిని అంజనీ దేవి నూతన కమిషనర్ తో ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాసర ఆలయ మాస్టర్ పాన్ పెండింగ్లో ఉందని అప్రూవల్ ఇవ్వాలని, ఆలయ అభివృద్ధిపై ఆలయ పూజారులతో కలిసి చర్చించారు స్పందించిన నూతన కమిషనర్ దేవదాయ శాఖలో అందరితో కలిసి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బాసర ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**తెలంగాణ సేన నవంబర్ 06 నిర్మల్:** :నిర్మల్ జిల్లా:- బాసర మండల కేంద్రంలో గురువారం వరి కొనుగోలు ప్రారంభించిన భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరు ఆందోళన చెందొద్దు, ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్. అన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తితే నేరుగా వ్యవసాయ శాఖ సంప్రదించలని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్. ఏఎంసీ డైరెక్టర్ అల్జాపూర్ సుధాకర్, ఆత్మ డైరెక్టర్లు జలీల్, శ్రీనివాస్ పటేల్, మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ దీక్షకు తరలిన కొత్తగూడ బీసీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన ::** బీసీలకు ఆర్థిక రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో సోల్తి సారయ్య గారి ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ దీక్షకు కొత్తగూడ మండలం నుండి బీసీ నాయకులు బైకు ర్యాలీతో " బీసీల ఐక్యత వర్ధిల్లాలంటూ " నినాదాలు ఇస్తూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు పెండ్లి రాజశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి ఈ శీతాకాల సమావేశంలో నే బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని వారు అన్నారు. అదేవిధంగా 42% రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ లను కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చొప్పరి కుమార్ ముదిరాజ్, బొల్లు రమేష్ యాదవ్, వేయికండ్ల జితేందర్, ఆవుల రమేష్, సిర బోయిన కళ్యాణ్, సిర బోయిన క్రాంతి కుమార్, నరేడ్ల విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బాసర విద్యార్థిని ఎంపిక




**తెలంగాణ సేన నవంబర్ 06 ( భైంసా ) :** నిర్మల్ జిల్లా: భైంసాలోని వేదం తపోవన్ ఉన్నత పాఠశాలలో గత నవంబరు 3న క్రీడారంగంలో , పోటీలో భాగంగా జిల్లాస్థాయి, లో మంచి ప్రతిభ కనబరిచి బెల్లంపల్లిలో జోనల్ స్థాయిలో కబడి పోటీలు నిర్వహించగా, కబడ్డీ పోటీలో భాగంగా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ అండర్-(17) విభాగంలో భాగంగా విభాగంలో భాగంగాబాలబాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు డీఈవో దర్శనం భోజన్న,ఎసీఎఫ్ సెక్రటరీ, ఎ.రవీందర్ గౌడ్, తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని, గతేడాది ఒక్కో పాఠశాల నుంచి ముగ్గురు చొప్పున బాలబాలికలు హాజరు అయ్యారు. అయితే, బాసర మండలం కిరుగుల్ (బి )గ్రామానికి చెందిన, ముత్యాల మనోరంజని, కబడ్డీ క్రీడాకారిణి అండర్ (17) వ రాష్ట్రస్థాయి పోటీలకు ఆమె ఎంపికైంది. దీంతో వారి కుటుంబం కూలినాలి చేసి కూతురిని ఆప్యాయంగా చదువు పట్ల ఆసక్తి చూపిస్తూ క్రీడరంగంలో మక్కువ చూపిన విద్యార్థిని మొదటి తరగతి నుండి రెండో తరగతి వరకు, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదవగా, ప్రస్తుతం నరసాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది ఈ నేపథ్యంలో విద్యార్థిని క్రీడారంగంలో ఆసక్తి చూపగా జిల్లా జోనల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికు ఎంపిక కావడం పట్ల, అటు చదువుతోపాటు ఇటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినికీ పలువురు స్నేహితులతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు బంధువులు విద్యార్థినికి హర్షం వ్యక్తం చేస్తూ, అభినందించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శుక్రవారం 07-11 - 2025

## పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



**కొత్తగూడ తెలంగాణ సేన :** జడ్పీహెచ్ఎస్. పోగుల్లపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో సమావేశం సిహెచ్ విష్ణువర్ధన్ రావు ప్రధానోపాధ్యాయులు వారి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు 100% పాస్ కావడానికి కావాల్సిన మెలకువలను, జాగ్రత్తలను తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయునికి నలుగురు విద్యార్థుల చొప్పున బాధ్యతలు అప్పగించామని, వారు విద్యార్థులను ఫోన్ కాల్ ద్వారా ఐదు గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రోత్సహించాలని, విద్యార్థులకు ఉదయం ఒక గంట సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు సబ్జెక్టులను టైం టేబుల్ ప్రకారం విభజించి చదవాలని ఉపాధ్యాయులు తరచుగా టెస్టులు పెట్టి ఏ అంశాలలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో తెలియజేస్తూ ఆ అంశాలను పునఃశ్చరణ చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా తల్లిదండ్రుల బాధ్యతగా విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని వారి కి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి ,వారి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు .ఈ సమావేశంలో ఉపాధ్యాయులు నెల్లుట్ల. భాస్కర్ %చీ%. సుమన్, డి. సుధాకర్, మండల. రాజకుమార్, ఎండి .పాషామీయా , నరసయ్య, ఓ సాంబయ్య ఏ. వసంత, జుమ్మాలాల్ బి. శ్రీలత %ఎ%. మదన్మోహన్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీ దీక్షకు తరలిన కొత్తగూడ బీసీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన::** బీసీలకు ఆర్థిక రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో సోల్తి సారయ్య గారి ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ దీక్షకు కొత్తగూడ మండలం నుండి బీసీ నాయకులు బైకు ర్యాలీతో " బీసీల ఐక్యత వర్ధిల్లాలంటూ " నినాదాలు ఇస్తూ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు పెండ్లి రాజశేఖర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి ఈ శీతాకాల సమావేశంలో నే బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని వారు అన్నారు. అదేవిధంగా 42% రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ లను కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చొప్పరి కుమార్ ముదిరాజ్, బొల్లు రమేష్ యాదవ్, వేయికండ్ల జితేందర్, ఆవుల రమేష్, సిర బోయిన కళ్యాణ్, సిర బోయిన క్రాంతి కుమార్, నరేడ్ల విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే పండిట్, పి ఇ టి పోస్టులను అప్గ్రేడ్ చేయాలిలి

–TPTF జిల్లా అధ్యక్షులు బలాష్టి. రమేష్



**కొత్తగూడ తెలంగాణ సేన.:**నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు ,నవంబర్ 24న అన్నిజిల్లా కేంద్రాలలోని ఐటీడీఏ కార్యాలయాల ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల సభ్యత్వ నమోదు సమస్యల సేకరణ కార్యక్రమం లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించనైనది ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు బలాస్టి రమేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల, విద్యార్థుల మరియు టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి పి టి ఎఫ్ మూడు దశల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినది అందులో గిరిజన పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని అధికారుల , ప్రజా ప్రతినిధుల కు అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్న సందర్భంలో సమస్యల పరిష్కారానికి అనివార్యంగా మూడు దశల ఉద్యమ కార్యాచరణను తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు ,నవంబర్ 24న జిల్లాకేంద్రాలలోని ఐటీడీఏ కార్యాలయాల ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కాంటాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేలును వర్తింపజేయాలని,అన్ని పాఠశాలలకు ప్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలకు ప్రత్యేకంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసుకు పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు . అన్ని ఆశ్రమ పాఠశాలకు డిజిటల్ బోధనోపకరణాలు, సైన్స్ పరికరాలు మరియు కంప్యూటర్ ల్యాబ్ లను మంజూరు చేయాలన్నారు.నాన్ బోర్డర్ విద్యార్థులకు యునిఫా రం,పాఠ్యపుస్తకాలు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల రమేష్, నరసింహరావు సూర్యనారాయణ, శంకర్ లాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి అబోతు రాజు యాదవ్



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** అంబేద్కర్ సెంటర్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సోల్తి సారయ్య, సోల్తి రవి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు గుండు రవి,ఆధ్వర్యంలో జరిగిన బీసీ రిజర్వేషన్ దీక్షలో పాల్గొన్న బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు అబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ "ఈ దేశంలో ప్రతి రంగంలోనూ బీసీల కృషి అపారమైందే కానీ, ఫలితాలు మాత్రం అగ్రవర్ణాల చేతుల్లోనే నలుగుతున్నాయి. విద్య, ఉద్యోగం, రాజకీయాలు ప్రతి చోటా వారి ఆధిపత్య విత్తనం బలపడుతూనే ఉంది. మన హక్కులు మనకే దూరమవుతున్నాయి. అయన పేర్కొంటూ చెప్పారు. "ఈడబ్ల్యూఎస్ (%జుబొ%) రిజర్వేషన్ల పేరుతో బీసీల వాటా మరింత తగ్గించడం, మనపై జరుగుతున్న అన్యాయం. మన కష్టానికి గౌరవం రావాలంటే మనం ఐక్యంగా ముందుకు రావాలి. మనం ఎంతమంది ఉన్నామో, అంత హక్కు మనకుండాలని ప్రతి ఒక్క బీసీ గుర్తించాలి."అబోతు రాజు యాదవ్ బలంగా పిలుపునిస్తూ అన్నారుద. "ఇప్పుడు సమయం వచ్చింది ఎ పార్టీలకతీతంగా అన్ని బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు కలసి, ఎస్సీ–ఎస్టీ–మైనార్టీలతో చేతులు కలిపి, సామాజిక న్యాయం కోసం బలమైన ఉద్యమం కొనసాగించాలి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, 42% బీసీ రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు.దీక్షలో బీసీ పవర్ రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, సంగినేని లకన్ ముదిరాజ్, ఆబోతు అశోక్ యాదవ్, అలాగే యాదవ సంఘ నాయకులు పులిగిల్ల యాదగిరి యాదవ్, భూస అశోక్ యాదవ్, రమేష్ యాదవ్, కోరే సుధాకర్, బిక్షపతి కురుమ, తదితరులు పాల్గొన్నారు."మన ఐక్యతే మన బలం ఎ బీసీ హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది" అని రాజు యాదవ్ బీసీ పవర్ పక్షాన తెలిపారు. అలాగే దీక్ష విరమింప చేయడానికి విచ్చేసిన గౌరవ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ బీసీలు చేయవలసిన పోరాట మార్గాలను దిశ నిర్దేశం చేసి దీక్షను విరమింప చేయడం జరిగింది.. దీక్షను విరమింప చేయడానికి వచ్చేసిన వారిలో కూరపాటి వెంకట్ నారాయణ నర్సంపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ జేయుడు జనగాం కుమారస్వామి , గుంటి రామచందర్ , రుద్ర ఓం ప్రకాష్ , జీజుల సాగర్ , బంజారా జేఏసీ నాయకులు, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు కొత్తగూడ మండల వివిధ బీసీ కులాల నాయకులు, గంగిరెద్దుల సంఘం మహబూబ్ జిల్లా అధ్యక్షులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

### జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం





**తంగళ్ళపల్లి, నవంబర్ 6 (తెలంగాణ సేన) :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.

**అందుబాటులోకి తీసుకురావాలి**

తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దీన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ల జాప్యంపై బీసీల ఆగ్రహం అంబేద్కర్ కి వినతి పత్రం





**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6 (తెలంగాణ సేన) :** బీసీ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదు జనాభా దామాషాన బీసీ హక్కులు, ఆత్మగౌరవం,వాటా, కోటా సాధనకై చేస్తున్న పోరాటం.కోర్టుల తీర్పులు ఎలా ఉన్నా, చట్టబద్ధంగా,శాస్త్రీయంగా,రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతంతో ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసిన జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ ,ఎన్నికల నోటిఫికేషన్ చట్ట విరుద్ధమని,రాజ్యాంగ విరుద్ధమని బీసీ వ్యతిరేకులు కోర్టులను ఆశ్రయించగా , హైకోర్టు జీవో 9 చెల్లదని,జీవో 9 తో జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ మరియు ఎన్నికల నోటిఫికేషన్ చెల్లదంటూ హైకోర్టు తీర్పు ఇవ్వడం,మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా,పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని,ఎన్నికలు జరుపుటకు తేదీలను ప్రకటించాలని కోరుతూ కోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ,మళ్ళీ విచారణ ఈ నెల 24 కు వాయిదా వేయడం జరిగిందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా బీసీ జేఏసీ నేతలు కాడార్ల రాములు, ఇల్లందుల వెంకటేష్,పిన్నింటి హన్మాండ్లు తదితరులు తెలియజేశారు. కోర్టుల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా, శాస్త్రీయంగా, పారదర్శకంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ,స్థానిక ఎన్నికలు జరపాలని, అంతవరకు ఎన్నికలు జరుపక కోర్టులతో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేయాలని ,పాత రిజర్వేషన్లతో,పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపవద్దని ప్రభుత్వానికి బీసీ జేఏసీ నేతలు పొలాస నరేందర్, కడారి రాములు, ఇల్లందుల వెంకటేష్, పిన్నింటి హన్మాండ్లు తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి,వారి ప్రసంగాల్లో విజ్ఞప్తి చేశారు. బీసీలు చేస్తున్న ఈ పోరాటం ఏ వర్గాలకు వ్యతిరేకం కాదని,జనాభా దామాషా ప్రకారం బీసీలకు మంత్రి వర్గంలో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో,రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉద్యోగ, ప్రమోషన్ల పరంగా రావాల్సిన కోటాకై,బీసీ సంక్షేమముకై రాష్ట్ర బడ్జెట్లో రావాల్సిన వాటాకై,పలు హక్కుల సాధనకై ,ఆత్మగౌరవంకై చేస్తున్న పోరాటమని ,ఈ పోరాటానికి అన్ని వర్గాలవారు,అన్ని మతాలవారు,రాజకీయాలకు అతీతంగా నేతలు, అఖిలపక్ష పార్టీలు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు,కోర్టులు మద్దతు తెలపాలని బీసీ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు కడార్ల రాములు, ఇల్లందుల వెంకటేష్ ,పిన్నింటి హన్మాండ్లు,ఉయ్యాల భూమయ్య, చేను హెలపతి, సిహెచ్.రామస్వామి గౌడ్,కనపర్తి సుధాకర్,మల్లారం దేవయ్య, మొగిలోజు సత్యం,కుంభం రవీందర్,కత్రోజు జ్ఞానేశ్వర్,బుర్ర దశ గౌడ్, నాగరాజు ,శ్రీరాముల నర్సయ్య,ముద్రకొల లింబాద్రి,ముద్రకొలా గణేష్,మల్లారం జీ.లక్ష్మి నారాయణ,మోత్కుపల్లి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతగా వ్యవహరిద్దాం-రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం...

### ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### మద్యం సేవించి,నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి







**వేములవాడ, నవంబర్ 6 (తెలంగాణ సేన) :** వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి,పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలి.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీ ఈసందర్భంగా వేములవాడ అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం,కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం ,కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భాల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి.పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా,నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈసమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించడం సరికాదు



**ముధోల్:06నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2024- 25 సామాజిక ప్రజావేదిక తనిఖీ తూతూ మంత్రంగా నిర్వహించినట్లు ముధోల్ మండల నాయకులు అన్నారు.ముధోల్ లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ సృజనను సస్పెండ్ చేయడంపై మండిపడ్డారు. ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు, అవినీతి పాల్పడినట్లు జిల్లా అధికారి ఎలాంటి విచారణ జరుపకుండా సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు . విచారణ చేపట్టి ఫీల్డ్ అసిస్టెంట్ సృజనను విధుల్లో తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటివార్ రమేష్,గడ్డం సుభాష్, నారాయణ, మోహన్ యాదవ్ ఉన్నారు.

## ఏటా సామాజిక తనిఖీలు..ఆగని అక్రమాలు

–ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్



**ముధోల్:06నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** కేంద్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ప్రతి ఏటా సామాజిక తనిఖీలు చేస్తున్న... అక్రమాలు ఆగకుండా బట్ట బయలవుతున్నవి... మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు. మండలంలోని 19 గ్రామపంచాయతీ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన 2024ఏప్రిల్ నుంచి 2025 వరకు రూ.4కోట్ల59లక్షల 71వేల 690తో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో విజయలక్ష్మి పలు అంశాలపై మాట్లాడారు. సభ్యులు తనిఖీ నివేదికలను అధికారు లకు చదివి వినిపించారు. పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు. అనంతరం డీఆర్డీవో మాట్లాడుతూ ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు పాల్పడినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లను పెట్టుకొని వారి సౌలభ్యం కోసం అక్రమాలకు పాల్పడడం జరిగిందన్నారు. ఒకరికి రెండేసి జాబ్ కార్డులు ఉండడం, పనులకు రాకున్నా డబ్బులను స్వాహా చేసుకోవడం బయటపడిందన్నారు. దీంతో తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పై పూర్తి విచారణ చేపట్టాలని ఎంపీడీవో కు తెలియజేశారు. ఈ సామాజిక తనిఖీల్లో రూ .14వేలు జరిమానాలు విధిం చినట్లు తెలిపారు. రికార్డుల పరంగా రూ.71,194 పెనాల్టీ రీకవరీకి ఆదేశించారు. ఎంపీడీవో లవకుమార్,ఎంపీవో శివకుమార్, ఏపీవో శిరీష తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అష్ట బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



**ముధోల్: 06నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్: మండలంలోని అష్ట గ్రామ బీసీ జేఏసీ కమిటీని గురువారం మండల బీసీ జేఏసీ ప్రధానకార్యదర్శి రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లోలం మురళి, ఉపాధ్యక్షులుగా సాకలి గంగాధర్, సుర్గుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పోశెట్టి, ఉప కార్యదర్శిగా గుండ్ల ముత్యం, కోశాధికారిగా శాల భోజన్న, ఉప కోశాధికారిగా కిలాజి మోహన్,ఎస్.కె మీనాజ్, సెక్రటరీగా ప్రసాద్, సలహాదారులుగా ఎస్.కే నజీబ్, ప్రశాంత్,కనకపురం ముత్యం,నవీన్, రాఘవులు, సాయి రెడ్డి, గంగాధర్, చిన్నన్న, తిరుపతి, శంకర్ రత్నాకర్,మోగులజి ముత్యం, లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యుల ను ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపారు. బీసీల సమిష్టి కృషికి ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేస్తామన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** డిగ్రీ , ఇంజనీరింగ్,డిప్లొమా , ప్రైవేట్ కాలేజీ లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ ఉన్న 10వేల కోట్లు బకాయిలు విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ..తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ముందు ధర్న కార్యక్రమం..ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి కార్తీక్ మహారాజ్ రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ ప్రపంచం లో కాని, భారత దేశంలో ఎక్కడ కూడా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం తో వేల కాలేజీలు ముసి వేసి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చెయ్యడం.. ఇది ప్రభుత్వ పూర్తి వైఫల్యం .. ఫీజు రీయింబర్స్ మెంట్ ఆపడం అంటే పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడమే ..కాలేజీ లకు తాళం వేయడం అంటే విద్యార్థుల జీవితాలకు , వారి భవిష్యత్ కి తాళం వేయడమే అవుతుంది..గత నాలుగు ఏళ్ళు గా పెండింగ లో ఉన్న వేళ కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లు ఇచ్చేందుకు ప్రభుత్వం దారుణమైన నిర్లక్ష్యం వహిస్తుంది వేలాది కోట్లు బకాయిల తో కళాశాలలు మూసివేస్తున్నారు, పరీక్షలు నిలిచిపోతున్నాయి, అని ఒక్కరైనా ఆలోచిస్తున్నారా ! ప్రభుత్వం విద్యార్థి వర్గాన్ని విస్మరించారు,ఈ కార్యక్రమంలో డి ఎస్ యు – ఓయూ ఇన్చార్జి మొగిలిపాక. శివ, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు రాజు,ఉదయ్,మధు,నితిన్ మరియు ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో పొగలు

**భయంతో పరుగులుతీసిన జనం**

**రెడ్ సిగ్నల్ లేకుండానే రైలు ఆగడం, బోగిలో పొగలు రావడంతో**

**ఒక్కసారిగా బెంబేలెత్తిన ప్రయాణికులు**



ఈ మధ్య రైళ్లలో, బస్సుల్లో మంటలు చెలరేగి ప్రమాదాలకు గురవుతుండటంతో ప్రయాణికులు బయటకు వెళ్లాలి అంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు తాజాగా విశాఖ - మహబూబ్‌నగర్ (12861) ఎక్స్‌ప్రెస్ రైలులో రాజమహేంద్రవరం వద్ద పొగలు రావడం కలకలం రేపింది. రైలు బ్రేకులు పట్టేయడంతో బుధవారం రాత్రి పొగలు వ్యాపించాయి. దీంతో సామర్లకోట జంక్షన్ - అనపర్తి రైల్వే స్టేషన్ల మధ్య బలభద్రపురం సమీపంలో రైలును కొద్దిసేపు నిలిపివేశారు. రెడ్ సిగ్నల్ లేకుండానే రైలు ఆగడం, బోగిలో పొగలు రావడంతో ప్రయాణికులు ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు. కొందరు రైలు నుంచి దిగిపోయి దూరంగా పారిపోయారు. స్లీపర్ క్లాస్-2 బోగీ నుంచి పొగలు దట్టంగా కమ్మి, మంటలు రావడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే బ్రేక్లు పట్టేయడంతో పొగలు వచ్చాయని సరిచేసిన అనంతరం రైలు బయలుదేరిందని అధికారులు తెలిపారు. రాత్రి 9.15 గంటలకు బలభద్రపురంలో ఆగిన రైలు 9.50 గంటలకు మరమ్మతుల అనంతరం ముందుకు కదిలింది. బలభద్రపురం నుంచి బయలుదేరిన రైలును రాజమహేంద్రవరం స్టేషన్లో నిలిపివేశారు. నిపుణులైన సాంకేతిక సిబ్బంది, ఇంజినీర్ల పర్యవేక్షణలో ఎస్-2 బోగీ బ్రేకులను తొలగించి మరమ్మతులు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఆ బోగీని తొలగించారు. ఈ ప్రక్రియ పూర్తవడానికి రెండున్నర గంటలు పట్టింది. దీంతో రైలు 3.30 గంటల పాటు ఆలస్యమైంది. రాజమండ్రి రైల్వే స్టేషన్?కు రాత్రి 9.33 గంటలకు రావాల్సి ఉండగా 10.25 గంటలకు వచ్చింది. తిరిగి ఇక్కడి నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత కదిలింది.కొద్ది రోజుల క్రితమే తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బాణసంచా పేలుడు కలకలం రేగింది. తుని స్టేషనులో రైలు ఆగి ఉన్న సమయంలో ఎస్-3 బోగీలో బాణసంచా పేలుడుతో పొగలు వచ్చాయి. ఈ ఘటనతో ఆందోళన చెందిన ప్రయాణికులు కాళ్లతో బాణసంచాను తొక్కి తీవ్రత పెరగకుండా జాగ్రత్త పడ్డారు. ఒక్కసారిగా వచ్చిన శబ్ధాలతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ట్రైన్ డోర్ దగ్గరున్న బాణసంచాను ప్రయాణికులు కిందకు నెట్టివేశారు.ప్రమాదంపై వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్ పోలీసులు రైల్లో తనిఖీలు చేశారు. మంటలు చెలరేగడానికి గల కారణాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. రైలు మొత్తం పూర్తిగా పరిశీలించారు. ఆకతాయి చేష్టలా లేదా కావాలనే ఎవరైనా బాణసంచా పేల్చారా అనేది తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాత తుని నుంచి రైలు బయలుదేరి వెళ్లింది. ఈ ఘటనలో ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# కోనసీమ జిల్లా వద్దు... మమ్మల్ని కాకినాడ జిల్లాలో కలపండి

**రామచంద్రపురం బంద్ కు పిలుపు**

**రామచంద్రపురంలో నేడు బంద్‌కు జేఏసీ పిలుపు**

**నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపాలని ప్రధాన డిమాండ్**

**ప్రస్తుతం కోనసీమ జిల్లాలో కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తున్న ప్రజలు**

**అమలాపురం 60 కి.మీ., కాకినాడ 30 కి.మీ. దూరంలో వున్నాయని వెల్లడి**

**కొందరు నేతలు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జేఏసీ ఆరోపణ**




రామచంద్రపురం నియోజకవర్గాన్ని బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి తొలగించి, కాకినాడ జిల్లాలో విలీనం చేయాలన్న డిమాండ్ మళ్లీ ఊపందుకుంది. ఈ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఇవాళ రామచంద్రపురం బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ డిమాండ్‌తో జేఏసీ ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు.తమ నియోజకవర్గానికి పరిపాలన సౌలభ్యం దృష్ట్యా కాకినాడ జిల్లానే అనుకూలంగా ఉంటుందని జేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం తమకు సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉందని, అదే కాకినాడ అయితే కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉందని వారు గుర్తుచేస్తున్నారు. భౌగోళికంగా, వాణిజ్యపరంగా కూడా తమకు కాకినాడతోనే ఎక్కువ సంబంధాలున్నాయని ప్రజలు చెబుతున్నారు.కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జేఏసీ నాయకులు మండిపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు మద్దతివ్వని వారిపై కొందరు నేతలు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని కూడా వారు ఆరోపించారు.కాగా, రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత వచ్చిన అభ్యంతరాలు, విజ్ఞప్తులపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు చేస్తోంది. దీనిపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ కూడా పలుమార్లు సమావేశమైంది. ఈ నేపథ్యంలో, రామచంద్రపురం ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.


# 6 వరుసలుగా హైదరాబాద్ - విజయవాడ హైవే విస్తరణ

**రూ.10 వేల కోట్లతో నిర్మాణం**

**NH - 65 విస్తరణకు డీపీఆర్ సిద్ధం**

**త్వరలో పీఏటీఎస్‌సీ ముందుకు**

**209 కి.మీ. బ్రౌన్‌ఫీల్డ్ 22 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ రహదారిగా**



6 వరుసలుగా హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధమైంది. దీన్ని ఈ నెల 2వ వారంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (%చీఖఅశీఖుశ్రీ ఎఅస్త్రష్ట్రఖుఎం ాబ్ష్ట్రశీతీఠఎ శీట ×అఎఖు%) ప్రాజెక్టు ఎప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ (పీఏటీఎస్‌సీ) ముందు అధికారులు ప్రవేశపెట్టనున్నారు. డీపీఆర్‌లో మొత్తం 4 ఆప్షన్లను తయారుచేయగా మొదటి ఆప్షన్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం.అయితే దీని ప్రకారం మొత్తం 231.32 కిమీ మేర (209.07 కిమీ బ్రౌన్‌ఫీల్డ్, 22.25 కిమీ గ్రీన్‌ఫీల్డ్) రోడ్డు విస్తరణ జరగనుంది. తెలంగాణ పరిధిలో ప్రస్తుతం ఉన్న హైవేనే 4 వరుసల నుంచి 6 వరుసలుగా మారుస్తారు. ఆంధ్రప్రదేశ్ అంబారుపేట, ఐతవరం పరిధిలో 7.3 కిమీ మేర బైపాస్ రోడ్డు (ఇందులో 6.65 కిమీ గ్రీన్‌ఫీల్డ్) నిర్మిస్తారు. అలాగే కాచవరం, పల్లిపాడు పరిధిలో 16.15 కిమీ మేర బైపాస్ రోడ్డు (ఇందులో 15.6 కిమీ గ్రీన్‌ఫీల్డ్) నిర్మాణం చేపడతారు.

**సుమారు రూ.10 వేల కోట్లు ఖర్చు:** మొత్తం 4 ఫ్లైఓవర్లు ఉంటాయి. చిన్నవి, పెద్దవి కలిపి 60 వాహనాల అండర్‌పాస్‌లు, జంతువులు రోడ్డు దాటడానికి మరో 10 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. అయితే ఈ 4 నుంచి 6 వరుసల విస్తరణకు 182.41 హెక్టార్ల భూసేకరణ అవసరమని గుర్తించారు. తెలంగాణలోని యాదాద్రి జిల్లా మల్కాపూర్ సమీపం నుంచి ప్రారంభమై చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, నవాబుపేట, నందిగామ, కీసర, పరిటాల, ముళ్లపాడు, ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి, గొల్లపూడి మీదుగా విజయవాడలోని కనకదుర్గ ఫ్లైఓవర్ వరకు రోడ్డు విస్తరణ నిర్మించనున్నారు. ఇందుకుగాను కేంద్రం సుమారు రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనుంది.

**అన్నీ అనుకున్నట్లు జరిగితే:** డీపీఆర్ మొదటి ఆప్షన్‌ను పీఏటీఎస్‌సీ ఆమోదిస్తే టెండర్ల ప్రక్రియకు వేగంగా అడుగులు పడనున్నాయి. ఇందులో ఏమైనా సూచనలు చేస్తే మరోసారి ఎలైన్‌మెంట్‌లో అవసరమైన మార్పులు చేస్తారు. పీఏటీఎస్‌సీ అలాగే ఆమోదిస్తే వెంటనే నివేదికను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ ఎప్రైజల్ కమిటీకి (పీపీపీఏసీ) పంపిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత కేంద్ర కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ ముందుంచుతారు. అనంతరం ఎన్‌హెచ్‌ఏఐ టెండర్ల ప్రక్రియకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తుంది. దీనికి 2-3 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. మొత్తంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్-విజయవాడ రహదారి విస్తరణ పనులను ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం.

# ఏపీలో మరో బస్సు ప్రమాదం


**కాలి బూడిదైన ఆర్టీసీ బస్సు**

**మన్యం జిల్లా పార్వతీపురం వద్ద ఒడిశా ఆర్టీసీ బస్సులో మంటలు**

**విశాఖ నుంచి జైపూర్ వెళ్తుండగా ఘటన**

**డ్రైవర్ అప్రమత్తతతో సురక్షితంగా బయటపడిన ప్రయాణికులు**

**ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు**



ఏపీలోని మన్యం జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు.ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే.. ఒడిశా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు విశాఖపట్నం నుంచి జైపూర్‌కు బయలుదేరింది. మన్యం జిల్లా పార్వతీపురం సమీపంలోకి రాగానే బస్సు ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీన్ని వెంటనే గమనించిన డ్రైవర్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సును రోడ్డు పక్కన నిలిపివేసి ప్రయాణికులను అప్రమత్తం చేశాడు. దీంతో వారంతా హుటాహుటిన బస్సు దిగిపోయారు.ప్రయాణికులు కిందకు దిగిన కొన్ని క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి, చూస్తుండగానే కాలిబూడిదైంది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ప్రయాణికులతో పాటు అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాల్లో వరుస బస్సు ప్రమాదాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. కర్నూలు, చేవెళ్ల వంటి ప్రాంతాల్లో జరిగిన ఘోర ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ భయానక సంఘటనల నేపథ్యంలో, మన్యం జిల్లాలో ప్రాణ నష్టం జరగకపోవడం ఒకరకంగా ఊరటనిచ్చే అంశం. అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# ఏపీఎస్ ఆర్టీసీలో 9 వేల ఉద్యోగాల భర్తీకి సిఫారసు

**గత ప్రభుత్వ నిర్ణయాలపై బోర్డు సమీక్ష**

**కొనకళ్ల నారాయణ అధ్యక్షతన విజయవాడలో ఏపీఎస్‌ఆర్టీసీ పాలకమండలి సమావేశం**

**గత ప్రభుత్వ హయాంలోని అద్దె బస్సుల ఒప్పందాలపై సమీక్ష**

**విద్యుత్ బస్సుల అమలు, నిర్వహణ, చార్జింగ్ స్టేషన్లపై కీలక చర్చ**

**ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలపై సంఘాల నుంచి వినతులు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్‌ఆర్టీసీ) ప్రక్షాళన దిశగా నూతన పాలకమండలి కీలక అడుగులు వేస్తోంది. సంస్థలో ఖాళీగా ఉన్న 9 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయడంతో పాటు, గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలపై సమీక్ష జరపాలని నిర్ణయించింది. నిన్న విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేస్తూనే, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కొనకళ్ల నారాయణ తెలిపారు. గత ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించడంతో పాటు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**గత అద్దె బస్సుల ఒప్పందాలపై దృష్టి**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీకి అద్దె బస్సుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా సుమారు 200 అద్దె బస్సుల లీజు పరిమితిని పెంచి, యజమానులకు లబ్ధి చేకూర్చడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని ప్రస్తుత పాలక మండలి అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమీక్షించి, వాస్తవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

**విద్యుత్ బస్సులు, ఉద్యోగుల సమస్యలపై చర్చ**

రాష్ట్రంలో డీజిల్ బస్సుల స్థానంలో పూర్తిగా విద్యుత్ బస్సులను నడపాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, వాటి అమలు సాధ్యాసాధ్యాలపై బోర్డు చర్చించింది. విద్యుత్ బస్సుల నిర్వహణకు అవసరమైన ఉద్యోగ నియామకాలు, చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నారు. మరోవైపు, ఆర్టీసీలో నిలిచిపోయిన కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 9 వేలకు పైగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని బోర్డు తీర్మానించింది. ఉద్యోగులకు విలీనానికి ముందున్న అపరిమిత వైద్య సదుపాయాన్ని పునరుద్ధరించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ సంఘాలు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశాయి.

**కొత్త డిపోలు, బస్టాండ్ల అభివృద్ధి**

ఈ సమావేశంలో పలు అభివృద్ధి ప్రతిపాదనలు కూడా చర్చకు వచ్చాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో కొత్త బస్ డిపోను నిర్మించాలని విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ప్రతిపాదించారు. ఇందుకు స్థానిక ఎమ్మెల్యే స్థలం కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే, విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లే అన్ని బస్సులు ఏలూరు కొత్త బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనలను బోర్డు సానుకూలంగా పరిశీలించింది.

# ఆర్కే బీచ్‌లో వెలుగులోకి బ్రిటీష్ కాలంనాటి బంకర్

**విశాఖ ఆర్కే బీచ్‌లో వెనక్కి వెళ్లిన సముద్రం**

**బయటపడిన పురాతన బంకర్, భారీ శిలలు**

**రాళ్లపైకి ఎక్కి సెల్ఫీలతో సందడి చేసిన పర్యాటకులు**



విశాఖలోని ఆర్కే బీచ్ లో ఓ ఆసక్తికర దృశ్యం సందర్శకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఎప్పుడూ అలలతో ఉప్పొంగే సముద్రం ఒక్కసారిగా భారీగా వెనక్కి తగ్గింది. దీంతో సముద్ర గర్భంలో సాధారణంగా కనిపించని భారీ శిలలు, రాళ్లు స్పష్టంగా తేలాయి. అంతేకాకుండా, బ్రిటిష్ కాలం నాటిదిగా భావిస్తున్న ఓ పురాతన బంకర్ కూడా బయటపడింది.ఈ ఊహించని పరిణామంతో పర్యాటకులు, స్థానికులు ఆసక్తిగా తీరానికి చేరుకున్నారు. సముద్రం వెనక్కి వెళ్లడంతో బయటపడిన రాళ్లపైకి ఎక్కి సందడి చేశారు. ముఖ్యంగా యువత సెల్ఫీలు, వీడియో రీల్స్ తీసుకుంటూ ఉత్సాహంగా కనిపించారు. ఇటీవల వరుస తుఫాన్లు, అల్పపీడనాలతో అల్లకల్లోలంగా కనిపించిన విశాఖ తీరం, కార్తీక పౌర్ణమి నాడు ప్రశాంతంగా మారడంతో పాటు ఇలా వెనక్కి వెళ్లడం చర్చనీయాంశమైంది. అయితే, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆటుపోట్లలో వచ్చే మార్పులు, వాతావరణ పరిస్థితుల కారణంగా సముద్రం ముందుకు రావడం లేదా వెనక్కి వెళ్లడం సాధారణ ప్రక్రియేనని వారు వివరిస్తున్నారు.ఇదే సమయంలో, ఆర్కే బీచ్ రోడ్‌లో కొత్తగా ప్రారంభమైన 'మాయా వరల్డ్' అనే అద్దాల నిర్మాణం కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ కొత్త ఆకర్షణకు తోడు, సముద్రం వెనక్కి వెళ్లిన దృశ్యం కూడా తోడవడంతో బీచ్ వద్ద సందర్శకుల సందడి నెలకొంది.


# చాలా గ్యాప్ తర్వాత సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తున్న రోజా

**డీ-గ్లామరస్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు!**

**తమిళ సినిమాతో తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన రోజా**

**డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించి ఆశ్చర్యపరిచిన మాజీ మంత్రి**

**'90ల క్వీన్ తిరిగొచ్చింది' అంటూ ఖుష్బూ చేసిన పోస్ట్ వైరల్**



ఒకప్పుడు వెండితెరను ఏలిన స్టార్ హీరోయిన్, మాజీ మంత్రి రోజా మళ్లీ ఇండస్ట్రీలో సందడి చేయబోతున్నారు. ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాలకు తాత్కాలికంగా దూరమైన ఆమె, తన సినీ కెరీర్‌పై దృష్టి సారించారు. సుదీర్ఘ విరామం తర్వాత ఓ తమిళ చిత్రంతో ఆమె గ్రాండ్‌గా రీ-ఎంట్రీ ఇవ్వబోతున్నారు. ఈ వార్తతో ఆమె అభిమానులు సంతోషంలో మునిగిపోయారు.తమిళ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ నిర్మిస్తున్న 'లెనిన్ పాండ్యన్' చిత్రంలో రోజా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. డి.డి. బాలచంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రోజా రీ-ఎంట్రీని ప్రకటిస్తూ ఆమె స్నేహితురాలు, నటి ఖుష్బూ ఓ ప్రత్యేక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశారు. 90ల నాటి రోజా హిట్ సినిమాల్లోని క్లిప్స్‌తో పాటు, కొత్త సినిమాలోని ఆమె లుక్‌ను ఈ వీడియోలో చూపించారు. "90%ం% క్వీన్ ఈజ్ బ్యాక్" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో రోజా డీ-గ్లామరస్ పాత్రలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. వయసు పైబడిన, విషాదంలో ఉన్న మహిళగా ఆమె లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పాత్రతో ఆమె నటిగా మరోసారి తన సత్తా చాటబోతున్నారని అభిమానులు అంచనా వేస్తున్నారు.గతంలో తెలుగు, తమిళ భాషల్లో 125కు పైగా చిత్రాల్లో నటించి అగ్ర కథానాయికగా వెలుగొందారు రోజా. రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమయ్యారు. మధ్యలో 'జబర్దస్త్' వంటి టీవీ షోలతో ప్రేక్షకులకు దగ్గరగా ఉన్నప్పటికీ, మంత్రి పదవి చేపట్టాక వాటికి కూడా స్వస్తి పలికారు. ఇప్పుడు ఏపీలో రాజకీయ పరిణామాలు మారడంతో ఆమె మళ్లీ సినిమా, టీవీ రంగాల్లో బిజీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తమిళ చిత్రంతో మొదలైన ఆమె సెకండ్ ఇన్నింగ్స్, భవిష్యత్తులో తెలుగులోనూ కొనసాగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# విజయ డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య కన్నుమూత

**27 సంవత్సరాల పాటు విజయ డెయిరీ చైర్మన్‌గా సేవలందించిన జానకిరామయ్య**



విజయ డెయిరీ మాజీ చైర్మన్, పాడి రైతుల సంక్షేమ సారథి మండవ జానకిరామయ్య (93) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, గన్నవరం సమీపంలోని రుషి వాటిక వృద్ధాశ్రమంలో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. పాడి పరిశ్రమకు, ముఖ్యంగా విజయ డెయిరీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.సుమారు 27 సంవత్సరాల పాటు విజయ డెయిరీ చైర్మన్‌గా మండవ జానకిరామయ్య సుదీర్ఘకాలం సేవలందించారు. తన పదవీకాలంలో పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేశారు. రైతుల నుంచి పాలు సేకరించడం నుంచి వారికి గిట్టుబాటు ధర కల్పించడం వరకు అనేక సంస్కరణలు చేపట్టి, వారి ఆదరాభిమానాలను చూరగొన్నారు. ఆయన నాయకత్వంలో విజయ డెయిరీ అభివృద్ధి పథంలో పయనించింది.మండవ జానకిరామయ్యకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలను ఈ సాయంత్రం ఆయన స్వగ్రామమైన మొవ్వలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జానకిరామయ్య మృతి పట్ల పలువురు రాజకీయ, సహకార రంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు

# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..







మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శు భ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. పైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

### పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.


క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# ఉదయాన్నే జీలకర్ర నీరు తాగితే ఎలాంటి లాభాలు ఉంటాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం.. జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది అందరి ఇళ్లలో ప్రతి వంటగదిలో అందుబాటులో ఉంటుంది. జీలకర్ర అనేది ప్రతి వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ఆహారం రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీలకర్ర వాడకం ఆరోగ్య ప్రయోజనాలలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రముఖ డైటీషియన్ ఆయుషి యాదవ్ మాట్లాడుతూ.. రోజూ జీలకర్ర నీటిని తాగితే అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి, దాని నీటిని తాగడం చాలా ముఖ్యం. జీలకర్ర నీటిని ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని అనేక వ్యాధులు నయమవుతాయి. బలహీనమైన శరీరాన్ని బలోపేతం చేయడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని రోజూ తాగడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇందులో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జీలకర్రలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది మీ వ్యాధిని నయం చేయడంలో మీకు చాలా సహాయపడుతుంది. మీరు ప్రతిరోజూ ఉదయం తప్పనిసరిగా జీలకర్ర నీటిని తాగాలి. ఇది శరీరంలో వాపులను తగ్గించడానికి కూడా పనిచేస్తుంది. ఇది మాత్రమే కాదు, వివిధ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. అలాగే శరీరంలోని మురికిని తొలగిస్తుంది. చాలా మందికి శ్వాస సంబంధిత సమస్యలు చాలా ఉన్నాయి. మీరు ఖాళీ కడుపుతో ప్రతిరోజూ జీలకర్ర నీటిని తాగితే, మీరు శ్వాస ఆరోగ్యానికి సంబంధించిన అనేక సమస్యల నుండి బయటపడవచ్చు. శ్వాసకోశంలో ఉపశమనం కలిగించవచ్చు. మీరు దాని నీటిని చాలా వేడిగా తాగాల్సిన అవసరం లేదు. మీరు దానిని గోరువెచ్చగా మాత్రమే తాగాలి. జీలకర్ర నీటిలో యాంటీఆక్సిడెంట్ పదార్థాలు ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో మీకు సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత ఈ నీటిని తాగాలి.

# కామెర్లు వచ్చినప్పుడు కళ్ళు, గోర్లు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి? కారణం ఇదే



కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష.. కామెర్లు ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఇది సోకినప్పుడు శరీరంలో పసుపు రంగు కనిపించడం ప్రారంభమవుతుంది. దీని ప్రభావం కళ్ళ నుండి గోళ్ళ వరకు కనిపిస్తుంది. వాటిని విస్మరించడం వల్ల కొన్నిసార్లు శరీరంలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. కామెర్లు వచ్చిన తర్వాత కళ్ళు, గోళ్ళు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయో తెలుసుకుందాం. ఈ లక్షణాలను చూసిన తర్వాత మనం ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలి?

### అందుకే పసుపు రంగు కనిపిస్తుంది

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బిలిరుబిన్ ఎర్ర రక్త కణాలలో కనిపిస్తుంది. శరీరంలో అప్పుడప్పుడు ఎర్ర రక్త కణాలు ఏర్పడి చనిపోతాయి. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయడానికి పనిచేస్తుంది. కాలేయం చనిపోయిన కణాలను ఫిల్టర్ చేయలేనప్పుడు, రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరగడం ప్రారంభమవుతుంది. ఇది శరీరంలోని ఇతర భాగాలకు చేరుకుంటుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలలో పసుపు రంగు వస్తుంది. దీనిని కామెర్లు అంటారు. ఈ వ్యాధిని రక్త పరీక్ష ద్వారా గుర్తిస్తారు.


### ఈ లక్షణాలు కనిపిస్తాయి

కళ్ళు, గోర్లు, మూత్రం పసుపు రంగులోకి మారడం
చర్మం పసుపు రంగులో కనిపిస్తుంది
ఆకలి లేకపోవడం
వికారం
ఏమీ తినాలని అనిపించకపోవడం
కడుపు నొప్పి
అలసిపోయినట్లు అనిపిస్తుంది
బరువు తగ్గడం
ప్రారంభ దశలో వైరల్ జ్వరం సమస్య
చలిగా అనిపిస్తుంది
కడుపు నొప్పి
టారీ బ్లాక్ కలర్ స్టూల్స్
ఇలా మిమ్మల్ని మీరు రక్షించుకోండి:
కలుషితమైన ఆహారాన్ని నివారించండి
మద్యం సేవించవద్దు
మరిగించిన నీరు తాగాలి.
నూనె పదార్థాలను నివారించండి
కారంగా ఉండే ఆహారానికి దూరంగా ఉండండి
భోజనం చేసేటప్పుడు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.
మీకు ఏవైనా లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించండి
కామెర్లు కారణంగా వచ్చే సమస్యలు
హెపటైటిస్ ఎ, బి, సి, డి, ఇ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల ఈ సమస్య రావచ్చు.
పారాసెటమాల్ వంటి కొన్ని మందుల అధిక మోతాదు వల్ల ఇది జరగవచ్చు.
విషపూరిత పుట్టగొడుగుల వంటి విష పదార్థాల వినియోగం వల్ల ఇది జరగవచ్చు.
ఈ పరిస్థితి గిల్బర్ట్ సిండ్రోమ్, డుబిన్-జాన్సన్ సిండ్రోమ్ మొదలైన పుట్టుకతో వచ్చే రుగ్మతల వల్ల తలెత్తవచ్చు.
పిత్త వాహిక లేదా పిత్తాశయ రాళ్ళు అడ్డుకోవడం వల్ల కూడా కామెర్లు వస్తాయి.
కాలేయ క్యాన్సర్

### ఇది కాలేయాన్ని దెబ్బతీస్తుందా?

కామెర్లు కాలేయాన్ని దెబ్బతీస్తాయి. ఈ వ్యాధికి కారణాన్ని తెలుసుకోవడం ముఖ్యం. కాలేయం సరిగ్గా పనిచేయలేనప్పుడు బిలిరుబిన్ శరీరం నుండి బయటకు రాదు. శరీరంలో దాని స్థాయి పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో కామెర్లతో పాటు ముదురు మూత్రం, తేలికపాటి మలం, అలసట, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే, అది కాలేయం దెబ్బతిన్నట్లు సంకేతం కావచ్చు.

# పుస్తక సమీక్ష




ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సకాలంలో వర్షం పడితే రైతులకు సంబరం. ఏ కారణంతోనైనా వరుణుడు అలిగితే రైతుల కంట్లో కన్నీళ్ల ధారలే. వర్షచ్ఛాయ ప్రాంతం కావడంతో ఈ జిల్లాలో వాన కోసం కళ్లలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తుంటారు. గంగుల నరసింహారెడ్డి 'వాన కురిసింది' కథా నేపథ్యం ఈ వాతావరణమే. ఈ కథలో రైతు అనంతరెడ్డి తన పంటకు అదునైన వానకోసం ఎదురుచూస్తుంటాడు. ఇల్లేమో వానొస్తే కురిసే మట్టిమిద్దె. కూతురు, అల్లుడు తొలిరాత్రి సందర్భంలో వానజల్లు మొదలవుతుంది. ఓవైపు ఇల్లు కురుస్తుంటుంది. దీంతో ఆ కొత్తజంట వాన కురవడమే ముఖ్యమని తమ సమాగమాన్ని వాయిదా వేసుకుంటుంది. రైతు సంతోషమే ప్రధానమని చాటుతుందీ కథ. ఈ సంకలనంలోని మరో 13 కథలు.. దేనికవే ప్రత్యేకం. రాత్రివేళ ఎన్నో భయాల మధ్య సమాజంలో ఓ వివాహితకు భద్రత కలిగినా, ఇంట్లో భర్త అనుమానించిన వైనం 'కుళ్లిన సంఘం'లో కనిపిస్తుంది. పల్లెల్లో కులాధిపత్యం నీడన బడుగుల బాధలను 'ప్రశ్న' కళ్లకు కడుతుంది. బ్యాంకులిచ్చే చాలీచాలని రుణాలతో చిన్న రైతులకు ఎదురయ్యే విపత్కర పరిస్థితిని 'ఎ లోన్ స్టోరీ' వివరిస్తుంది. పిరికితనానికి, మంచితనానికి మధ్య తేడాను 'రాముడు మంచి బాలుడు' తేటతెల్లం చేస్తుంది. 'ఒడిబియ్యం' మనుషుల మధ్య అనుబంధాలే ముఖ్యమని చాటుతుంది. 'కొనుక్కోవాలి' కథ వృద్ధులైన తల్లిదండ్రులు పిల్లల ఆప్యాయతను ఎలా పొందాలో వెల్లడిస్తుంది. వృద్ధాశ్రమం నుంచి సొంతూరు వెళ్లిన మనిషి తన మిత్రులతో ఆనందంగా గడపడానికి ఏ నిర్ణయం తీసుకున్నాడో 'శిథిల సంధ్యలో చిరుదీపం' తెలుపుతుంది. గంగుల నరసింహారెడ్డి వివిధ సందర్భాల్లో రాసిన ఈ కథలు పాఠకుల్లో మంచిని పెంచేలా సాగుతాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 07 - 11 - 2025

# అనగనగా ఒక రాజు కోసం సింగర్‌గా.. నవీన్ పొలిశెట్టి



మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను 2026 జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. కాగా ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

**ప్రీ వెడ్డింగ్ వీడియో..**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.




# సుధీర్ బాబు 'జటాధర' నుంచి కొత్త ట్రైలర్

నటుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ %డ% అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించబోతుంది. నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం విడుదలకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా కొత్తగా రిలీజ్ ట్రైలర్‌ను వదిలింది. మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రైన్ అంజలి, శిల్పా శిరోడ్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# మోహన్‌లాల్ కుమారుడి థ్రిల్లర్ సినిమా

మలయాళ స్టార్ మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న చిత్రం డియస్ ఈరే.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ ఈ చిత్రాన్ని నవంబర్ 7న తెలుగులో విడుదల చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ మూవీ కావడంతో తెలుగు ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భూత కాలం', మమ్ముట్టి 'భ్రమ యుగం' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాహుల్ సదాశివన్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు.

# ఆ విషయంలో టాలీవుడ్‌ను చూసి నేర్చుకోండి



బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సుధీర్ బాబు హీరోగా వస్తోన్న జటాధర మూవీతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెడుతోంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సోనాక్షి రోల్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ మూవీ నవంబర్ 7న రిలీజవుతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్లతో బిజీగా ఉన్న బాలీవుడ్ నటి సౌత్ ఇండస్ట్రీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తెలుగు పరిశ్రమలో పనిచేసిన తన అనుభవాన్ని పంచుకుంది. దక్షిణాది సినీ ఇండస్ట్రీని చూసి బాలీవుడ్ కొన్ని విషయాలు నేర్చుకోవాలని సోనాక్షి సిన్హా అభిప్రాయం వ్యక్తం చేసింది. దక్షిణాది సినీ పరిశ్రమలో సమయపాలన పాటిస్తారని తెలిపింది. తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వస్తే సాయంత్రం ఆరు వరకే ఉంటుందని.. ఈ విషయంలో వారిని అభినందించాల్సిందేనని అన్నారు. వారిని చూసి బాలీవుడ్ మేకర్స్ నేర్చుకోవాలని హితవు పలికింది. బాలీవుడ్‌లో అర్ధరాత్రి వరకు షూటింగ్స్ జరుగుతుంటాయని విమర్శించింది. సౌత్‌లా చేయాలంటే క్రమశిక్షణ అవసరమని సోనాక్షి వెల్లడించింది. తెలుగు చిత్ర పరిశ్రమను చూసైనా బాలీవుడ్ మారాలని సలహా ఇచ్చింది. తన మొదటి తెలుగు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ..' స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. ప్రాంతీయ భాషల్లో సినిమాలు చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా. గతంలో నేను (లింగా) ఒక తమిళ సినిమా చేశా. ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో చేశా. ఎల్లప్పుడూ ఇలాంటి చిత్రాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ అంతకు ముందు నా షెడ్యూల్ కుదరక సినిమాలు ఒప్పుకోలేదు' అని చెప్పింది ఆ తర్వాత వర్క్ లైఫ్ ప్రస్తావిస్తూ..' హిందీ, తెలుగు సినిమా పని సంస్కృతిని పోల్చి చూస్తే.. దక్షిణది పరిశ్రమలో సమయపాలన గ్రేట్. అక్కడ పని, లైఫ్ బ్యాలెన్స్ చాలా బాగుంది. ఈ విషయాన్ని వారి నుంచి మనం కచ్చితంగా నేర్చుకోవాల్సిందే. సెట్‌లోని క్రమశిక్షణ తనకు ప్రత్యేకంగా అనిపించింది. ఉదయం తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వెళ్తే.. ఆరు గంటల తర్వాత అస్సలు షూట్ చేయరు. అది నిజంగా చాలా గ్రేట్. ఇక్కడ తెలుగు సినీ పరిశ్రమలో క్రమశిక్షణను అంగీకరించాల్సిన విషయం' అని తెలిపింది. కాగా.. జటాధర మూవీలో ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా కనిపించనుంది.



# వైరలవుతున్న జూనియర్ ఎన్టీఆర్ కొత్త లుక్

దేవర, వార్ 2 సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ అయితే తారక్ తన సినిమా సినిమాకి లుక్‌ని మారుస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల అభిరుచులకు అనుగుణంగా ప్రతి సినిమాకి మేకోవర్ మార్చుకుంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఇప్పటికే వార్ 2 కోసం ప్రత్యేక లుక్‌లో కనిపించిన ఉన్న తారక్.. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో రాబోతున్న డ్రాగన్ ప్రాజెక్ట్ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. ఈ సినిమాలో తారక్ ఎవరు ఊహించని లుక్‌లో కనిపించ బోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ స్టైలిష్ క్రాఫ్, గడ్డం, గాగుల్స్ తో బ్లూ జీన్స్ ట్రౌజర్ వేసుకుని ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా కెమెరాకు ఫోజులిచ్చాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రశాంత్ నీల్ డ్రాగన్ ప్రాజెక్ట్ కోసమే తారక్ ఇంత కష్టపడుతున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332